# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 04 | ఫిబ్రవరి, 2026 | పేజీలు :08


## అందుబాటులో లేని వైద్యులు...రోగుల అవస్థలు



వివరాలు మెయిన్‌లో...

## తహసీల్దార్‌ను కలిసిన సిపిఐ నాయకులు

**ప్రజాపక్షం/కాజీపేట :** కాజిపేట్ మండల తహసీల్దార్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిహెచ్ రాజు కుమార్ ను శాలువాతో సన్మానించి సిపిఐ కాజీపేట మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి, సిపిఐ కాజీపేట మండల కార్యదర్శి మాలోత్ శంకర్ నాయక్, సిపిఐ కాజిపేట్ మండల సహాయ కార్యదర్శి బరిగెల కుడి స్వామి, సిపిఐ జిల్లా సమితి నాయకురాలు రాస మల్ల దీన, భుక్య స్వరూప, లకావత్ లక్ష్మి , వైఎస్ఆర్నగర్ కార్యదర్శి రీల్ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



## జనగామ మున్సిపాల్టీపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

### కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ధన్వంతి



**ప్రజాపక్షం/జనగామ :** మున్సిపాల్టీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొంది జనగామ మున్సిపాల్టీపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జీ, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి అన్నారు. మంగళవారం కాంగ్రెస్‌కు చెందిన 26 మంది కౌన్సిలర్ అభ్యర్థుల బిఫాంలను పాల్వంచ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, లకావత్ ధన్వంతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంతో ప్రజా పాలన సాగుతుందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత జనగామ మున్సిపాల్టీకి అత్యధికంగా నిధులు తెప్పించడం జరిగిందన్నారు. ఇటీవల 20 కోట్లకు పైగా నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీ కాల్వల నిర్మాణం జరుగుతుందని, మరిన్ని నిధులు తెప్పించనున్నామన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో తొమ్మిదిన్నరేళ్ల రాష్ట్రాన్ని కేసీఆర్ దోచుకున్నారని, జనగామ మున్సిపాల్టీలోనూ ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లు నమోదు చేసి గెలిచి జనగామ అభివృద్ధిని విస్మరించారన్నారు. 25 వేలకు పైగా దొంగ ఓట్లు చేర్పించి గెలిచిన ఆయనను ప్రజలు దొంగ ఓట్ల ఎమ్మెల్యే అంటున్నారని, మున్సిపల్ ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయించాలనే చూస్తే కాంగ్రెస్ కార్యకర్తలు తరిమికొడతారన్నారు. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ కలిసి జనగామ మున్సిపాల్టీలో పోటీ చేస్తున్నాయని, కాంగ్రెస్ 26 వార్డులకు అభ్యర్థులను ఎంపిక చేసి బిఫాంలు అందజేయడం జరిగిందన్నారు. మున్సిపాల్టీలో 30 వార్డుల్లో గెలుపొంది మున్సిపాల్టీపై జెండా ఎగరవేస్తామన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ఎన్ని ఎత్తులు వేసినా జనగామ మున్సిపాల్టీపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందన్నారు. దొంగ ఓట్లలో అక్రమంగా గెలవాలనుకుంటు ఊరుకునేది లేదని, తమ కార్యకర్తలు సహించబోరన్నారు. కాంగ్రెస్ నుండి పోటీ చేసేందుకు అనేక మంది పోటీ పడినప్పటికి కొందరిని ఒప్పించి మెప్పించి గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు లకావత్ లక్ష్మి నారాయణ నాయక్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి మున్సిపల్ వైస్ ఛైర్మన్ కంచె రాములు, కొమురవెల్లి దేవస్థానం ఛైర్మన్ గంగం నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, వంగాల కళ్యాణి, వేమళ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయం



స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మంగళవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అభ్యర్థుల చేతికి బీ-ఫామ్ లు అందజేశారు. బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు వెంటనే ఎన్నికల అధికారులకు బి-ఫామ్ సమర్పించాలని ఎంపీ సూచించారు.అధికారికంగా పార్టీ తరపున బీ-ఫామ్‌లు అందాయని పేర్కొన్న ఎంపీ, ప్రభుత్వ ప్రజారంజక పాలన, అమలవుతున్న గ్యారంటీలను ఇంటింటికి తీసుకెళ్లి ఓటర్ల ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. వార్డుల వారీగా కార్యకర్తలను సమన్వయం చేసుకుని ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయాలని, ప్రత్యర్థుల వ్యూహాలను సమర్థంగా ఎదుర్కోవాలని దిశానిర్దేశం చేశారు.

వివరాలు మెయిన్‌లో...



## ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/కొల్చారం:** ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఇంటర్ విద్యాధికారులకు సూచించారు. మంగళవారం కూల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ ప్రాక్టికల్సును పరిశీలించారు. ల్యాబ్ రూముల్ని, ల్యాబ్ మెటీరియల్ పరిశీలించి, ప్రాక్టికల్స్ ఏ విధంగా జరుగుతున్నాయి అని విద్యార్థులను ఆరా తీశారు. విద్యార్థుల రికార్డులను,సిసి కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఇంటర్ విద్యార్థులు ప్రాక్టికల్స్ ని ప్రశాంతంగా చేసుకొని, ఆర్ట్స్ గ్రూప్ విద్యార్థులు స్పెషల్ క్లాసులు అటెండ్ కావాలన్నారు. ఈ నెల 10 వ తేదీ వరకు జరగనున్న ప్రాక్టికల్స్ ని ప్రశాంతంగా జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యాధికారి మాధవి, చీఫ్ సూపర్డెంట్ నవీన్, కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన ట్రాఫిక్ పోలీసులు

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ డి. శ్యామ్ బాబు గత నెల 22వ తారీఖున తన ఇంటి నిర్మాణం పనుల్లో నిమగ్నమై ఉండగా, అకస్మికంగా కుక్కలు మీదకు రావటంతో, కాలుజారి భవనం మీద నుండి కింద పడిన హోంగార్డుకు వెన్నుపూస, కాలుకు తీవ్రగాయాలు కావడంతో స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి, గాయపడిన భాగాలకు శస్త్ర చికిత్సలు చేయించడంతో, పెద్ద మొత్తం చికిత్స ఖర్చు కావడం తో ఈ ఖర్చు హోంగార్డుకు భారం అయినట్లుగా భావించి వెంటనే స్పందించిన హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బంది తమ వంతు సహాయంగా 50వేల రూపాయలను సేకరించడం తో పాటు, హాస్పిటల్ యాజమాన్యంతో ముచ్చటించి, చెల్లించాల్సిన చికిత్స బిల్లులో మరో 45 వేల రూపాయల మినహాయింపు లభించడం జరిగింది. మంగళవారం హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతా రెడ్డి తన సిబ్బందితో కలిసి వెళ్లి, గాయపడిన హోంగార్డును పరామర్శించి, సిబ్బంది సమకూర్చిన ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.

## బరిలో వీరే...

**ప్రజాపక్షం/జనగామ:** జనగామ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగియడంతోపాటు మంగళవారం విత్ డ్రాల అనంతరం తుది జాబితాను అధికారులు ప్రకటించారు. జనగామ మున్సిపాలిటీలో 30 వార్డులకు గాను 127 మంది బరిలో ఉండనుండగా, స్టేషన్‌ఘనపూర్లో 18 వార్డులకు 82 మంది బరిలో ఉన్నారు. పార్టీ బీ ఫామ్‌లు అందజేసిన వారికి ఆయా పార్టీల గుర్తులు కేటాయించగా స్వతంత్రులకు వివిధ రకాల గుర్తులు కేటాయించారు. జనగామ మున్సిపాలిటీలో 186 మంది 209 నామినేషన్లు వేయగా పరిశీలన అనంతరం 186 నామినేషన్లు చెల్లుబాటుగా అంగీకరించారు. వాటిలో నుండి 165 మంది విత్‌డ్రా కాగా 127 మంది బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జనగామ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. స్టేషన్‌ఘనపూర్‌లో 181 మంది నామినేషన్లు వేయగా విత్ డ్రాల అనంతరం 82 మంది బరిలో ఉన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నుండి 18 మంది చొప్పున బరిలో ఉండనుండగా బీజేపీ 13, బీఎస్పీ 3, సీపీఐ 3, జనసేన నుండి ఇద్దరు బరిలో ఉండనున్నారు. 24 మంది స్వతంత్ర అభ్యర్థులుగా ప్రకటించారు.

## దర్గా ఉరుసు ఉత్సవాలకు ఏర్పాట్లు

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** మండలం ముప్పనపల్లి గ్రామంలో హజ్రత్ సయ్యద్ మొహమ్మద్ షా వలీ అలైహి రెహ్మా దర్గా ఉర్సు ఉత్సవాలు ఫిబ్రవరి 5, నుంచి 7, వరకు నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ తెలిపింది. ఫిబ్రవరి 5న సందల్ షరీఫ్, ఫిబ్రవరి 6న ఉరుసు కార్యక్రమం, ఫిబ్రవరి 7న బదావా కార్యక్రమాలు జరగనున్నాయి. జల్సాఎ జ్కిత్, ఉలమా బయానాత్, ఖురాన్ ఖానీ, ఫాతిహా తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉర్సు ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని దర్గా కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదల



**ప్రజాపక్షం/పరకాల :** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి విడుదల చేశారు. ఉపసంహరణకు చివరి రోజు కావడంతో ఆయన వార్డులలో ఎక్కడ రెబల్స్ బెడద లేకుండా చూసి అభ్యర్థులు జాబితాను ప్రకటించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు వార్డులలో పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేసే అభ్యర్థులను పక్కనపెట్టి పార్టీ కోసం కష్టపడిన అభ్యర్థుల జాబితాను ఆయన విడుదల చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 22 వార్డులలో పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేయాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు. 22 వార్డులలో పార్టీ బలపరిచిన వ్యక్తులు మినహా రెబల్స్ లేరని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వ్యక్తులను గెలిపించినట్లయితే పరకాల పట్టణాన్ని పాలకవర్గ సభ్యులతో పాటు తను శక్తి వంచన లేకుండా అభివృద్ధి చేస్తానని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. గత పాలకులు పాలకవర్గం నిర్లక్ష్యం చేయడం వల్ల పరకాల పట్టణం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించినట్లయితే పరకాల పట్టణాన్ని అనుమకొండ జిల్లాలో అత్యంత సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దడం కోసం కౌన్సిలర్లతో కలిసి పని చేస్తానన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు**

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మైనారిటీ నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అని పిలుపునిచ్చారు. పరకాల అభివృద్ధి దిశగా టిఆర్ ఎస్, బిజెపి నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎండి సబీర్,ఎండి ఖదీర్,ఎండి ఇర్ఫాన్,ఎండి యాకూబ్,ఎండి సమీర్, సద్దాం, తయ్యబ్, వసీం తదితరులు ఉన్నారు.

## వడ్డేపల్లి హెల్త్ సెంటర్‌లో క్యాన్సర్‌పై అవగాహన

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రామలింగం సూచలను మేరకు మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సమన్వయంతో వడ్డేపల్లిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం పై కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి కారణంగా క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, ఎన్ సి డి కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాల పైబడిన వారిని స్క్రీనింగ్ చేసి లక్షణాలున్న వారిని వ్యాధి నిర్ధారణ కోసం రిఫరల్ సెంటర్ కి పంపించడం జరుగుతుందని, జిల్లాలో 692 క్యాన్సర్ కేసులను గుర్తించడం జరిగిందని, ప్రభుత్వం కూడా క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలతో పాటు ప్రజలకు వివిధ రకాల క్యాన్సర్ల పై అవగాహన కూడా కలిగించడం జరుగుతుందన్నారు. త్వరలో ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల కోసం హెచ్‌పీవీ హెచ్ పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, ఏం. కవిత పాల్గొని మాట్లాడు తూ మొగవారి లో కంటే ఆడవారి లోనే క్యాన్సర్ బాధితు లు ఎక్కువఉన్నారని వారికీ ఆశ వర్కర్ల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వాళ్ళు తీసుకునే ఆహారం గురించి తెలియజేయాలని, ప్రతి మహిళా ప్రైమరీ హెల్త్ సెంటర్ లో కానీ అందు బాటులో ఉన్న ఏ వైద్యశాలలో నైనా తప్పనిసరిగా 6 నెలలకు ఒక్కసారి క్యాన్సర్ పరీక్షలు చేయించు కోవాలన్నారు. ప్రతి 14 నుండి 18 కలిగిన బాలికలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన క్యాన్సర్ వ్యాక్సిన్ ను ప్రతి ప్రభుత్వ వైద్య శాలలో అందుబాటులోకి తీసుకు వచ్చారు దానిని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. రవి పాల్గొని మాట్లాడుతూ ప్రతి వ్యాధికి కారణం మనం తీసుకునే ఆహారం కారణం అవుతుంది కావున ప్రతి మనిషి జంక్ ఫుడ్ కి దూరంగా ఉండి మంచి ఆహారం తీసుకుంటేనే ఈ వ్యాధులనుంచి కాపాడుకోగలుగుతారని అంకాలజీ స్పెషలిస్ట్స్ అన్ని వైద్యశాలలో అందుబాటులో ఉన్నారు కాబట్టి వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ , ఏ కిరణ్ సింగ్, కే రవి, డాక్టర్ జి. శ్రీనివాస్ రావు, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ పి మాలిక, మెడికల్ ఆఫీసర్, డి.ఈ.ఏం.ఓ, వి. అశోక్‌రెడ్డి గారు, ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు పథకాలపై కళాజాత

**ప్రజా పక్షం/హసన్ పర్తి:** తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ముచ్చర్ల గ్రామ తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ గాదె మధు అన్నారు.మంగళవారం హసన్ పర్తి మండలంలోని సుదన్ పల్లి,నాగారం, ముచ్చర్ల గ్రామాలలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రవేశపెట్టే పథకాలపై ప్రజలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం నాబార్డ్ వారి ఆర్థిక అక్షరాస్యత నిధుల సహకారంతో ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ ప్రేమ్ కుమార్ పర్యవేక్షణలో జాగృతి ఫౌండేషన్ విజయవాడ కు చెందిన వీర్నాల కృష్ణ కళాజాత బృందం ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ గాదె మధు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరూ సురక్ష బీమా యోజన పథకం కింద ఏడాదికి రూ. 20 చెల్లిస్తే రూ.2 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. అలాగే జీవనజ్యోతి భీమా యోజన పథకం కింద ఏడాదికి రూ.436 చెల్లిస్తే జీవిత బీమా 2లక్షలు వర్తిస్తుందని, అలాగే జంధన్ ఖాతా ద్వారా జీరో అకౌంట్ ఉచితంగా తెరవబడునని తెలిపారు.చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు పై చదువులకై ఎడ్యుకేషన్ లోన్లు, కార్ లోను, బైక్ లోన్,అగ్రికల్చరల్ లోన్ తీసుకున్నవారు సకాలంలో రెన్యువల్ చేయించుకున్నట్లయితే కేంద్రం నుండి 4శాతం రాయికి లభిస్తుందని తెలిపారు.దీని వల్ల పావలా వడ్డీకే రుణాలు పొందే అవకాశం ఉంటుందని అలాగే ఏ లోనైనా అతి తక్కువ సమయంలోనే చెల్లింపు విధానాన్ని మనకి అందుబాటులో బ్యాంకు మిత్ర ద్వారా బ్యాంకు సేవలు సకాలంలో జరుగుతుందని కళాజాత ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. టీజీబీ మేనేజర్ గాదె మధు,ఫీల్డ్ ఆఫీసర్ రవికుమార్,వివోఏ లు మణింద్ర, ఉమ, బ్యాంకు మిత్రలు సునీత, శ్యామ్, కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రోత్సాహం



**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని జెడ్‌పిహెచ్ హైస్కూల్లో పేద విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ఆధ్వర్యంలో మంగళవారం మిషన్ టెన్త్ క్లాస్ చదువుకో తెలంగాణ గోడ పత్రాలను వాజేడు ఎంఇఓ తేజ వెంకటేశ్వర్లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రోత్సహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతిలో టాపర్లుగా నిలిచిన వారికి మొదటి బహుమతి, రెండో బహుమతి, మూడో బహుమతి ప్రకటించిందని తెలిపారు. పేద విద్యార్థుల భవిష్యత్తుల కోసం 2.2 కోట్ల రూపాయలు ప్రతిభగల విద్యార్థుల ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో అత్యధిక మార్కులు తె చ్చుకొని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అందిస్తున్న చదువుకో తె లంగాణ పేరుతో నిర్వహిస్తున్న ఈ భారీ బహుమతులను గెలుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. చదువుకో తె లంగాణ ప్రకటనతో విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నిం పిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ హెచ్ఎం ఆనందరావు, ఉపాధ్యాయులు కుమార్ బాబు, యూనిట్ మేనేజర్ తోట నాగేష్, డివో లు ఉన్నారు.

## గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

### బి ఆర్ ఎస్ అభ్యర్థి బండారి కవిత




**ప్రజాపక్షం/పరకాల :** తనపై నమ్మకంతో తొమ్మిదో వార్డు ప్రజలు కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి బండారి కవిత కృష్ణ అన్నారు. మంగళవారం ఆమె 9వ వార్డులోని శ్రీనివాస కాలనీతో పాటు వివిధ కాలనీలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. దామెర చెరువు మత్తడి ప్రవాహం వలన శ్రీనివాస కాలనీలోని కొన్ని ప్రాంతాలు ముంపుకు గురై ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు దాని పరిష్కారం కోసం గత ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని ఆమె తెలిపారు అదే విధంగా కొద్దిరోజుల్లో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా తనను 9వ వార్డు ప్రజలు గెలిపించినట్లయితే ఆ సమస్య పరిష్కారం చేస్తానని అన్నారు. వార్డులోని ప్రతి ఇంటిలో గల మహిళలకు నుదుట తిలకాన్ని పెడుతూ ఓటును అభ్యర్థించారు. గతంలో పరకాల మున్సిపాలిటీలో కౌన్సిలర్ గా పని చేసిన అనుభవం ఉందని ఆమె తెలిపారు. ఆ అనుభవంతో శ్రీనివాస కాలనీ పరకాల పట్టణంలోని అన్ని వార్డుల కంటే మరింత మెరుగ్గా అభివృద్ధి చేస్తానని ఆమె తెలిపారు. వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ చెప్పే మోసపూరిత వాగ్దానాలకు గురికా వద్దని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.మాట తప్పడం బి ఆర్ ఎస్ పార్టీ విధానంలో ఎక్కడా లేదని ఆమె అన్నారు. ఇంటింటి ప్రచారంలో ఆమె వెంట టిఆర్ఎస్ విభాగం మహిళలు కొంతమంది ఓటర్లు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన రాజర్షికి ఎమ్మెల్యే అభినందనలు

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన 69వ ఎస్ జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్–19 బాక్సింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించిన వడ్డేపల్లి ఎస్సార్ జూనియర్ కాలేజ్ (ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ) విద్యార్థి శీలం రాజార్షి ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో జరగనున్న జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నేడు హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజును శీలం రాజార్షి మర్యాదాపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు శీలం రాజార్షికి మెడల్ అందజేసి అభినందనలు తెలియజేస్తూ, జాతీయస్థాయిలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రానికి, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ఈ విజయానికి తోడ్పడిన కోచ్ శీలం నరేంద్ర దేవ్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో హసన్ పర్తి బ్యాకింగ్ క్యాంప్ నిర్వాహకులు పార్థసారథి గారు, కోచ్ నరేంద్ర దేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల నిర్వాహణ

ప్రజాపక్షం/జనగామ:మున్సిపల్ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా జరగాలని జనగామ జిల్లా జనరల్ అబ్జర్వర్ ఏ నర్సింహారెడ్డి అన్నారు. జనగామ, స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీల పరిధిలో నామినేషన్లు, ఉప సంహారణ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూం తదితర ఏర్పాట్లపై అధికారులతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతేఊ ఎన్నికల నిర్వాహనకు సంబంధించి భద్రతా చర్యలు, మెటీరియల్ నిల్వ, సిసి కెమెరాల పర్యవేక్షణ, రికార్డ్ నిర్వాహణపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వయించడానికి అనిన్న విధాల జాగత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా స్ట్రాంగ్ రూం వద్ద భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలనిఇ, ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. నోడల్ అధికారి మాతృనాయక్‌తో పాలు సిబ్బంది పాల్గొన్నారు.

**సమర్థవంతంగా ఎన్నికల విధులు**

సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వయించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరు జిల్లా శిక్షణ నోడల్ అధికారి మాధురిషా సమన్వయంతో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింట్ అధికారుల కోసం ఐడిఓసిలో విస్తృత స్థాయి శిక్షణ సమావేశం మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019, రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ విధానంపై మాస్టర్ ట్రైనర్లు సంపూర్ణ అవకగాహన కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి పూరిర్తి బాధ్యత ఉంటుందన్నారు.బ్యాలట్ బాక్సులను తెరవడం, మూసివేయడం, సీల్ చేసి భద్రపర్చడం, బ్యాలట్ పేపర్ల జారీ, గుర్తింపు పత్రాలు, ఓటు గోప్యత పరిరక్షణ, క్యూల నియంత్రణ మార్క్, ఓటరు జాబితా, ప్రిసైడింగ్ ఆఫీసర్ డైరీ వంటి వాటిపై వివరించారు. మాస్టర్ ట్రైనర్లు మెరుగు రామరాజు, కె సురేందర్‌రెడ్డి, ఎన్నికల చట్టాలు, ప్రాయోగిక అంశాలపై శిక్షణ చ్చారు. మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి రాధాకృష్ణతో పాటు ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

**నామినేషన్ల ఉపసంహారణ ప్రక్రియ పరిశీలన**

నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. జనగామ మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల ఉపసంహరణ పక్రియపై సూచనలు చేశారు. అనంతరం జగగామ ఏకశిల బీఈడి కళాశాలలోని ఏర్పాటు చేసిన కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ హాల్స్, అమరికలు, భద్రతా చర్యలు, సిసిటివి పర్యవేక్షణ, ప్రవేశాలు, నిష్క్రమణ మార్గాలు విద్యుత్ తాగునీరు, తదితరవి పరిశీలించారు. నామినేషన్ల ఉపసంహారణ నుండి కౌంటింగ్ వరకు ప్రతి దశ అత్యంత కీలకమని ఎన్నికల అధికారులకు సూచించారు.

# కేసులంటే భయం లేదంటూనే... ధర్నాలెందుకు?

ప్రజాపక్షం/నెక్కొండ:బిఆర్‌ఎస్ ద్వంద్వ వైఖరిపై ప్రజల్లో సందేహాలు తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు ముదురుతున్న వేళ, భారత రాష్ట్ర సమితి అధినేత కెసిఆర్, నేతలు కెటిఆర్, హరీష్‌రావుల వైఖరి ప్రజలకు అంతుపట్టకుండా మారింది. సిట్ నోటీసులపై స్పందించిన బిఆర్‌ఎస్ అగ్రనేతలు లొట్ట పీసుల కేసు..తొక్కల కేసు..మాకు ఏమి కాదు అంటూ గంభీర వ్యాఖ్యలు చేయగా, అదే సమయంలో పార్టీ శ్రేణులతో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, ఆందోళనలు చేపట్టడం ఏంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కేసులంటే భయం లేదని పదే పదే చెబుతున్నప్పుడు, మరి ఈ స్థాయి రాజకీయ ఆందోళనలు ఎందుకు? మేం ఏ తప్పు చేయలేదని చెబుతూనే, విచారణకు భయపడుతున్నట్లుగా రోడ్లపైకి రావడం ప్రజలను గందరగోళానికి గురి చేస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇది న్యాయపరమైన పోరాటమా? లేక రాజకీయ ఒత్తిడి వ్యూహమా? అన్న సందేహాలు సామాన్యుల్లో వెల్లువెత్తుతున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్యం, వ్యవస్థల గొప్పతనాన్ని చెప్పిన బిఆర్‌ఎస్ నేతలు, ఇప్పుడు అదే వ్యవస్థలను ప్రశ్నించేలా వ్యవహరించడంపై విమర్శలు పెరుగుతున్నాయి. నిజంగా తప్పులేదంటే విచారణకు సహకరించాలి. రాజకీయ నాటకాలతో ప్రజలను పిచ్చోళ్లను చేయడం మానుకోవాలి అన్న స్వరం రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తోంది.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎపి డిప్యూటీ సీఎం సతీమణి



ప్రజాపక్షం/ఖిలా వరంగల్:వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజ్నేవా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో ముఖ్య అర్చకులు చెప్పెల వెంకట నాగరాజు శర్మ, శైలేంద్ర, వేద పండితులు ప్రదీప్‌కుమార్ శర్మలు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు కూచన హరినాథ్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ప్రజాపక్షం/హనుమకొండ : కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో నిర్వహించిన సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా టీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ వరంగల్, హనుమకొండ జిల్లాల మైనారిటీ నాయకులు సోమవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట తీవ్ర ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి, కలెక్టరేట్‌ను ముట్టడించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. మైనారిటీ నాయకుల ఆగ్రహం, ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ ఛైర్మన్ మీర్జా అజీజుల్లాహ్ బేగ్ మాట్లాడుతూ సమ్మక్క–సారలమ్మ జాతరలో గద్దపైకి అమ్మవారు రాక ముందే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన కుటుంబంతో కలిసి గద్దపైకి ఎక్కడం వల్ల లా అండ్ ఆర్డర్ సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతరను శాంతియుతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులు ప్రోటోకాల్ ప్రకారం రావాలని కోరినప్పటికీ, ఆ సూచనలను పట్టించుకోకుండా ఎమ్మెల్యే హుజురాబాద్ రహదారిపై కూర్చొని కరీంనగర్ పోలీస్ కమిషనర్‌పై వివాదాస్పదమైన, అవమానకర వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు.ఆ వ్యాఖ్యలు ముస్లిం మైనారిటీల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని, అవి పూర్తిగా అనుచితమైనవని ఆయన అన్నారు.అలాగే టీఆర్ఎస్ పార్టీ ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కోరారు. జిల్లా మైనారిటీ చైర్మన్ మీర్జా అజీజుల్లాహ్ బేగ్, జిల్లా మైనారిటీ వైస్ చైర్మన్లు ఎం.ఎ. షబ్బీర్ (తబ్బు), ఎం.డి. బాఖీ, జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీలు వహీద్, బిలాల్ (బబ్లూ), మైనారిటీ నాయకులు ఎం.డి. షాకీర్, డాక్టర్ అక్బర్ షేక్, కాంగ్రెస్ నాయకులు ఎం.డి. ముస్లిం మైనారిటీ కుల పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో ర్యాంప్ పరిశుభ్రంగా ఉండేలా చూడాలి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



ప్రజాపక్షం/ఖిలా వరంగల్:ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో ర్యాంప్ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండలోని బాలసముద్రంలో గల సెకండ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ ను కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్త తరలింపు వాహన మరమ్మత్తుల్లో జాప్యం ఉండకూడదని ఎప్పటికప్పుడు వెహికిల్స్‌కు రిపేర్లను పూర్తి చేసి చెత్త తరలింపునకు ఆటంకం లేకుండా చూడాలని, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు తడి పొడి చెత్తను కలిపి తీసుకు రాకూడదని ప్రత్యేకంగా తడి చెత్తను, మరో బిన్‌లో ప్రమాదకర చెత్త(హజార్డస్) ను తీసుకురావాలని, ర్యాంపు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఈఈలు రవికుమార్, మహేందర్‌తో పాటు డిఈ సంతోష్ కుమార్, సానిటరీ సూపర్‌వైజర్ నరేందర్, ఏఈ ఫణి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లలోనే పిఎం శ్రీవిద్య కేంద్రాల నిర్వహణ

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ప్రీ ప్రైమరీ,పీఎం శ్రీవిద్య కేంద్రాలను అంగన్వాడి సెంటర్లలోనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేశారు.అంగన్వాడి ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి,సిఐటియు జిందాబాద్,కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ వ్యతిరేక విధానాలు మానుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంగన్వాడి కేంద్రలకు పోటీగా పీఎం శ్రీవిద్య,ప్రీ ప్రైమరీ సెంటర్లను తీసుకొచ్చారని వాటిని తక్షణమే అంగన్వాడి సెంటర్లకు అప్పగించాలని రమేష్ డిమాండ్ చేశారు.అంగన్వాడి కేంద్రాలకి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేసారు, ఒక పక్కన ఐసిడిఎస్ కు నిధులు తగ్గిస్తూ కొత్తగా ఇలాంటి సెంటర్లను ఏర్పాటు చేయడం మూలంగా అంగన్వాడీ ఉద్యోగులలో ఆభద్రతాభావం ఏర్పడిందని, ఐసిడిఎస్ ను భలోపేతం చేయాలని పోరాడుతుంటే వాటిని పక్కనపెట్టి హనుమకొండ జిల్లాలో 70 ప్రీ ప్రైమరీ స్కూలు ఓపెన్ చేయడం సరైన కాదని ఆయన అన్నారు, నూతన విద్యా విధానంలో భాగంగా ఈసెంటర్ లను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని తక్షణమే రద్దు చేయాలని ఉత్తమ ఉన్న అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇచ్చి నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలనీ కోరారు, అంగన్వాడిలకు రిటైర్మెంట్ బెనిఫిట్ తక్షణమే అందించాలని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు.ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయు వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, బొట్ల చక్రపాణి, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు కె రమాదేవి, కార్యదర్శి కె జోష్న, ఆఫీస్ బేరర్స్ కె జమున, దుర్గం రజిత,గోడిశాల అనిత, ఎస్ కోమల, నిర్మల, యన్ లక్ష్మి, సామల కవిత లతో పాటు అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# వికసిత భారత నిర్మాణంలో ఉన్నత విద్యా సంస్థల పాత్ర కీలకం

ప్రజాపక్షం/హనుమకొండ : వికసిత భారత నిర్మాణంలో ఉన్నత విద్యా సంస్థల పాత్ర అత్యంత కీలకమని ఆచార్య జి. పోషయ్య అన్నారు.వర్ధన్నపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఐ క్యూఏసి (ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్) ఆధ్వర్యంలో "వికసిత్ భారత్ 2047 లో భాగంగా ఉన్నత విద్యా సంస్థల పాత్రలు, వ్యూహాలు" అనే అంశంపై ఒకరోజు జాతీయ వెబినార్ ఘనంగా జరిగింది.ఈ వెబినార్‌కు అధ్యక్షత వహించిన పోషయ్య మాట్లాడుతూ విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేయడంలో అధ్యాపకుల బాధ్యత ఎంతో ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్తలుగా డాక్టర్ డి. తిరువెంగల చారి "జాతీయ విద్యా విధానం _ ఉన్నత విద్య భవిష్యత్తు" అనే అంశంపై స్ఫూర్తిదాయక ఉపన్యాసం అందించారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంట్రోలర్ డాక్టర్ గోపాల సుదర్శన్ "వికసిత్ భారత్ 2047: ఉన్నత విద్య యొక్క సహకారం" అనే అంశంపై విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. ఈ వెబినార్ కన్వీనర్, ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ జి. రజిత మాట్లాడుతూ జాతీయ విద్యా పథకం అమలు ద్వారా ఉన్నత విద్యలో నాణ్యత, నవోన్మత ఆలోచనలు ,జాతీయ అభివృద్ధి సాధ్యమవుతాయని అన్నారు.వికసిత భారత్ లక్ష్య సాధనలో ఉన్నత విద్యా సంస్థల వ్యూహాలు, భవిష్యత్ సవాళ్లు, అవకాశాలపై ఈ వెబినార్ ద్వారా విస్తృత అవగాహన లభించడం గొప్ప విషయమని చెప్పారు.ఈ వెబినార్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పంజాబ్ ,ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి సుమారు 2 వందల మంది అధ్యాపకులు, విద్యార్థులు,విద్యారంగ ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు.

# సిపి నిబంధనలు...ఖుర్షీద్ హోటల్‌కు వర్తించవా?

ప్రజాపక్షం/ఖిలావరంగల్:వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని వరంగల్, హనుమకొండ పరిధిలో హోటల్స్, షాప్స్, వ్యాపార వాణిజ్య సముదాయాలన్నీ ఏవి రాత్రి 10.30 తర్వాత తెరవకూడదు అనే నిబంధనలను విధించారు. కొన్ని రోజుల క్రితం షాప్ యజమానులతో నిబంధనలు ఉల్లంఘిస్తే మాపై చర్యలకు బాధ్యులమని పేపర్లపై ఆయా పోలీస్‌స్టేషన్ల సిబ్బంది సంతకాలు చేయించుకున్నారు. కానీ వరంగల్ మండిబజార్‌లోని ఖుర్షీద్ హోటల్‌కు మాత్రం ఎటువంటి నిబంధనలు లేవు, వారికి వర్తించవు..అర్థరాత్రి వరకు హోటల్ నడుపుతూ మరోపక్క పార్సల్ కావాలన్న వారికి రోడ్లపైనే ద్విచక్ర వాహనాలపై అమ్ముతున్నారు. ఎవరైనా ఈ రాత్రి వరకు మీరు షాప్స్ నడపవద్దు కదా అని అడిగితే వారి పని అంతే అసలు వరంగల్ పోలీస్ కమిషనర్ విధించిన నిబంధనలు సాధారణ ప్రజలకేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# టిప్పర్‌ను ఢీకొట్టిన బొలెరో వాహనం

### ఒకరు మృతి, ఇద్దరికీ తీవ్ర గాయాలు



ప్రజాపక్షం/ఆత్మకూరు : హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరు కుళ్ళ క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి గ్రామానికి చెందిన బోడ శేఖర్ (28) దుర్మరణం పొందారు. నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి గ్రామం (మండలం) నివాసి బోడ శేఖర్‌తో పాటు మరో కొంత మంది బొలెరో వాహనంలో మేడారం వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో నీరు కుళ్ళ క్రాస్ వద్ద ముందు ప్రయాణిస్తున్న టిప్పర్‌ను బొలెరో వాహనం బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ పక్కన కూర్చున్న బోడ శేఖర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. శేఖర్ పక్కనే కూర్చున్న బుర్ర శివ, జిల్ల ప్రవీణ్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. బొలెరోలో మిగిలిన ఐదుగురి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్ ఐ తిరుపతి తెలిపారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## దర్గా ఉర్సు ఉత్సవాలకు రోడ్డు మరమ్మతులు

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**మండలం ము ప్పనపల్లి గ్రామంలో నిర్వహించనున్న పవిత్ర దర్గా ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకుని రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ముప్పన పల్లి గ్రామ ఉపసర్పంచ్ చిదరి సుమన్ సహ కారంతో మంగళవారం రోడ్డు మరమ్మతులు విజయవంతం చేయడం జరిగింది. ఉర్సు ఉ త్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో భక్తుల సౌక ర్యార్థం ఈ రోడ్డు మరమ్మతులు ఎంతో ఉప యోగకరంగా నిలవనున్నాయి. గ్రామాభివృ ద్ధి, ప్రజాసౌకర్యాల పట్ల నిరంతర శ్రద్ధ చూపు తున్న ఉప సర్పంచ్ చిదరి సుమన్ సేవలను గ్రామస్తులు, దర్గా కమిటీ సభ్యులు అభినం దించారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ ఉర్సు ఉత్సవాలు శాంతి యుతంగా భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించబడాలని గ్రామ పెద్దలు, దర్గా కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## పారదర్శకంగా సెక్యూరిటీ సిబ్బంది నియామకం

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**భూపాలపల్లి సింగ రేణి ఏరియా లో రెడ్డి బ్రదర్స్ సెక్యూరిటీ స ర్వీస్ సంస్థకు కొత్తగా సెక్యూరిటీ సిబ్బంది ని నియామకానికి మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని మిలీనియం కాలనీ గ్రౌం డ్ లో రన్నింగ్ టెస్ట్ నిర్వహించి సెక్యూరిటీ సర్వీసెస్ సిబ్బందిని ఎంపిక చేసుకున్నారు. రెడ్డి బ్రదర్స్ సెక్యూరిటీ ఏజెన్సీకి టెండర్ అలాట్ కావడంతో సింగరేణి సీనియర్ ఇన్స్పె క్టర్ లక్ష్మీరాజ్యం ఆధ్వర్యంలో 27 మందిని సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేసి ఫిజికల్, మెడికల్, రన్నింగ్ టెస్ట్ లు నిర్వహించి పారదర్శకంగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సెక్యూరిటీ అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేదకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**నిరుపేద ప్ర జలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం, అండగా నిలిచిందని, నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అన్నారు. మండలంలోని, నెల్లుట్ల గ్రామానికి చెందిన నర్సింగ నారాయ ణ, కుమారుడు నర్సింగ కృష్ణ, అనారోగ్య స మస్యలతో, హైదరాబాదులోని, నిమ్స్ ఆస్పత్రి లో చికిత్స చికిత్స పొందుతుండగా, స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు, కడియం శ్రీహరి, మా జీ జెడ్పిటిసి, గుడి వంశీధర్ రెడ్డి, సహకారాల తో 4,00,000 రూపాయలు మంజూరు కా గా, మంగళవారం సర్పంచ్ రామకృష్ణ, వారి కుటుంబానికి, ఎల్ఓసి కాపీని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్ర భుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని, కాంగ్రెస్ హయాంలోనే పలు అ భివృద్ధి కార్యక్రమాలు చేపట్టాయని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వయం కృషితోనే, తెలం గాణ అభివృద్ధి చెందుతుందని వారు తెలిపా రు. ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, మాదిగ విభాగం మండల అధ్యక్షులు, నర్సింగ రమేష్, వార్డ్ మెంబర్లు బొజ్జం , నాయకులు, సులుగురి కిరణ్, నల్ల యాద య్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి విద్యార్థులకు విజయపథం స్టడీ మెటీరియల్ పంపిణీ

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలోని మంగపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం డిఎ న్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో రూపొందించిన డిఎన్ఆర్ విజ యపథం ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్ ఉచిత పంపిణీ కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. మండలంలోని సమస్త ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థు లకు విజయ పథం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి పొదేం మేనక అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన డిఎన్ఆర్ ట్రస్టు అధినేత దొడ్డ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులే దేశానికి తరగని నిధి. వారి భవిష్యత్తును తీర్చిదిద్దడమే మన ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. విద్యాదానం మహాదానం అనే సంక ల్పంతో గత 17 సంవత్సరాలుగా ములుగు జిల్లాలో గుణా త్మక విద్యాభివృద్ధి కోసం డిఎన్ఆర్ ట్రస్టు నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డా॥ కందాల రామయ్య సమ న్వయంతో, రాష్ట్రంలోని వివిధ విషయ నిపుణులు అనుభ వజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన ఈ స్టడీ మెటీరియల్, పదవ తరగతి విద్యార్థులు 100 ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ మార్కులు సాధించేలా ప్రత్యేకంగా రూప కల్పన చేయబడిందని ఆయన వివరించారు. మండల విద్యాశాఖ అధికారి మేనక మాట్లాడుతూ మారుమూల గిరిజన ఏజెన్సీ ప్రాంతంలో డిఎన్ఆర్ ట్రస్టు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. డిఎన్ఆర్ ట్రస్టు ఆశిస్తున్న గుణాత్మక విద్య లక్ష్యాల సాధనకు ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమిష్టిగా పని చేస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరి ధిలోని తిమ్మంపేట, నర్సింహాసాగర్ ప్రధానోపాధ్యా యులు సూర్యనారాయణ భిక్షం గౌడ్, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదమైన తప్పని ప్రయాణం

### పరిమితికి మించి కూలీల ప్రయాణాలు



**ప్రజాపక్షం/వాజేడు :**ఆటోలు బొలెరోల్లు ప్రయాణించడం ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. పరిమితికి మించి కూలీలను వాహనాల్లో ఎక్కిస్తూ కూలీలు ప్రాణా లతో చెలగాటం ఆడుతున్నారు. ఏజెన్సీలో పొట్టకూటి కోసం వ్యవసాయ కూలీలు ప్రమాదం అంచున ప్రయాణం చేస్తున్నారు. కూలీలు ప్రాణాలు గాల్లో దీపంలా మారాయి. ప్రైవేటు వాహనదారులు ఇష్టానుసారంగా వ్యవహరించ డంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఒక్కో వాహనంలో 20 మందికి పైగా కూలీలను తరలిస్తుం డడంతో ప్రమాదాలకు కారణమవుతున్నారు. మంగ పేట,ఏటూర్ నాగారం తాడ్వాయి మండలాల నుంచి వాజేడు మండలానికి మిర్చి కోతల కోసం కూలీలను వాహ నాల్లో తరలిస్తున్నారు. దీంతో వాహనాలు ప్రమాదాల కార ణమై కూలీలు మృత్యువాత పడుతున్నారు. దీనికి తోడు డ్రైవర్ల అతివేగం ప్రమాదాలకు బాగా కారణమవుతు న్నాయి. వాహనదారులు నిబంధనలు పాటించకపోవ డంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కొంతమందికైతే లైసెన్స్ లేకుండా కూడా వాహనాలు నడు స్తున్నట్లు ఆరోపణలు వెలబడుతున్నాయి. వాహనాల లో కూలీలను అధిక సంఖ్యలో తరలించకుండా సంబంధిత అధికారులు రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## 8న భూపాలపల్లిలో సిఎం పర్యటన

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ఈ నెల 8న భూపాలపల్లి జిల్లా లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉంటుందని, చెల్పూర్ గ్రామ పంచా యతీ పరిధిలో(రామప్ప కాలనీ ఎదురుగా) సీఎం సభ నిర్వహణకు కట్టుదిట్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఎస్పి సంకీర్త్ తో కలిసి 8న చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధి లోని రామప్ప కాలనీ ఎదురుగా ఉన్న స్థలంలో నిర్వహించ నున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా స్థలం, వీఐపీ గ్యాలరీ, ప్రజల కోసం ఏర్పాటు చేయనున్న గ్యాలరీ, పార్కింగ్, రహదారి సౌక ర్యాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, అగ్నిమాపక ఏర్పాట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన విజ యవంతంగా, సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజ లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ, భద్రతా పరంగా పటిష్ట చర్యలు తీసుకుంటు న్నామని, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

## పోరాటాల పార్టీకి ప్రజలు అండగా ఉండాలి

### సిపిఎం పార్టీ నాయకులు ఎర్రం సతీష్ కుమార్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**నిత్యం ప్రజా సమ స్యల పరిష్కారానికి పోరాటాలు చేసే సిపిఐఎం పార్టీకి ప్రజలు అండగా ఉంటూ ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్, సిపిఐ పార్టీలు బలపరిచిన సిపిఐ(ఎం) పార్టీ 27వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న ఎర్రం అనూష సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఐ (ఎం) పార్టీ నాయకులు ఎర్రం సతీష్ కుమార్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో సిపిఎం జిల్లా నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రం సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికై నిత్యం పోరాటాలు చేస్తున్న ఎర్రజెండా పార్టీని ఆదరించి సుత్తె, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని 27వ వార్డు ఓటర్లను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గుర్రం దేవేందర్,గడప శేఖర్, స్మరణ్, రవి, ప్రీతి,లక్ష్మి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలంలోని చెరువు ముందరితండ గ్రామానికి చెందిన మర్లబడ శివారు తండ నివాసి మూడు చంద్రు నాయక్‌కు రూ.52వేల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కును గ్రామ సర్పంచ్ కున్సోత్ మంగమ్మ శ్రీను నాయక్, ఉప సర్పంచ్ మూడు మంగమ్మ రాజేందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గుగు లోతు శ్రీను, మూడు అక్క, చిన్నకొర్పోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి వెంకట్ రెడ్డి, బొల్లం యాకయ్య, గంగాపురి చంద్రమౌళి, చింతల వేణు, తదిత రులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని, సిఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించిన ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డికి నేతలందరూ ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు.

## మేడారం జాతరపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

### ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో- కన్వీనర్ సునార్ని సాంబశివ

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :**ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరి జన మహా జాతరగా పేరుగాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారల మ్మల జాతరపై కొందరు బీఆర్ఎస్ నాయకులు, వారికి అనుకూల మైన పింక్ మీడియా చానెల్స్ కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తు న్నాయని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా సోషల్ మీడియా కోకన్వీ నర్ సునార్ని సాంబశివ మంగళవారం తీవ్రంగా ఖండించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి సీతక్క చొరవతో రూ.251 కోట్ల నిధులు కేటాయించి రోడ్లు, లైటింగ్, నీటి సదుపాయాలు, గుడుల పునర్నిర్మాణం చేపట్టి జాత రను విజయవంతంగా నిర్వహించామన్నారు. కోట్లాది భక్తులు తర లివచ్చిన నేపథ్యంలో కొంత గందరగోళం సహజమని, అయినా అధికారులు, పోలీసులు, మంత్రివర్గం రాత్రింబవళ్లు శ్రమించారని స్పష్టం చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మేడారం జాతరను పట్టించుకోని వారే ఇప్పుడు విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు. రాజకీయ స్వార్థంతో ఫేక్ న్యూస్ ప్రచారాలు మానుకోవాలని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని హెచ్చరించారు.

## గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలు సద్వినియోగం

**ప్రజాపక్షం/రాయపర్తి:**తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవల ను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ భూక్య హుస్సేన్ అన్నారు. మంగళవారం మండలంలోని గట్టికల్, శివరాముపురం గ్రామాలలో గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు, మహి ళలకు, యువకులకు విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రా మీణ వికాస్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కో రారు. క్రాప్ లోన్ తీసుకున్న రైతులు ఏడాది కాలంలో పునరుద్ధరణ చేయడం వలన ఏడు శాతం వడ్డీ మాత్రమే పడుతుందని, కేంద్ర ప్ర భుత్వం నుండి వచ్చే మూడు శాతం వడ్డీ రాయితీ పొందవచ్చని అ న్నారు. రైతులు వెంటనే బ్యాంకుకు వచ్చి రెన్యూవల్ చేసుకోవాలని తెలిపారు. లేనియెడల వడ్డీ రాయితీ రాను అధిక వడ్డీ విధించబడు తుందని తెలిపారు. సైబర్ నేరాలపై ఖాతాదారులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆధార్‌కార్డు నెంబర్, బ్యాంకు వివరాలు, ఓటీపిలను అప రిచిత వ్యక్తులకు చెప్పకూడదని అన్నారు. ఇతర బ్యాంకులతో పో ల్చితే టిజిబిలో ఫిక్స్ డిపాజిట్లపై అధిక వడ్డీ పొందవచ్చునన్నారు. వయోవృద్ధులకు ఇంకా అదనపు వడ్డీ వర్తిస్తుందని తెలిపారు. ఆన్ లైన్ లావాదేవీల సమయంలో స్మార్ట్ ఫోన్‌లను వాడేటప్పుడు అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. కళాజాత ద్వారా ప్రయివేట్ సంస్థల్లో జరిగే మోసాలను, గ్రామీణ బ్యాంకుల ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ సుమన్, క్యాషియర్ శైలజ, సబార్డినేట్ అంజి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు చెవు హేమలత, శీల హేమలత రెడ్డి, సిసి సుధాకర్, హైరిక్స్ బ్యాంక్ మిత్ర ఉబ్బని సింహాద్రి, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## సిఎం కప్‌తో గ్రామీణ క్రీడా ప్రతిభకు ఊతం




**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలంలోని విద్యోదయ హైస్కూ ల్‌లో సిఎం కప్ క్రీడోత్సవాల్లో భాగంగా పాఠశాల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశా లల నుండి విద్యార్థిని, విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజ రైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి యాసం లావణ్య మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకే ముఖ్యమంత్రి సిఎం కప్‌ను ప్రవేశపెట్టారని తెలిపారు. కాంప్లెక్స్ స్థాయిలోఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల స్థాయిలో ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామని వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రవికుమార్ నాయక్, ఎస్ఐ మహేందర్, తహసీల్దారు వేముల రాజకుమార్, అన్ని పాఠశాలల పిఈటిలు, విద్యోదయ హైస్కూల్ కరస్పాండెంట్ చల్లా నాగార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ములుగు మున్సిపల్ వార్డు అభ్యర్థుల ఖరారు

ప్రజాపక్షం/ములుగు:ములుగ జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ ములుగు మున్సిపాలిటీ ఎన్నికలకు 20 వార్డులకు అభ్యర్థులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసింది. 1వ వార్డు అలోత్ పద్మ దేవ్‌సింగ్ (ఎస్‌టి మహిళ), 2వ వార్డు బూజుగుండ్ల మొగిలి(ఎస్‌సి జనరల్), 3వ వార్డు యాసం వసంత రవికుమార్(జనరల్ మహిళ), 4వ వార్డు గుంటోజు పావని నిరంజన్(జనరల్ మహిళ), 5వ వార్డు గుగ్గిళ్ళ దివ్య సుజన్(ఎస్‌సి మహిళ), 6వ వార్డు చింతనిప్పుల చంద్రకళ భిక్షపతి(బిసి జనరల్), 7వ వార్డు వంగ సుమలత రవి యాదవ్(జనరల్), 8వ వార్డు నల్లెల్ల స్వాతి భరత్ కుమార్(జనరల్ మహిళ), 9వ వార్డు వేల్పుల శ్రావణి భరత్ రావు(బిసి మహిళ), 10వ వార్డు గజ్జెల సుస్మిత(బిసి మహిళ), 11వ వార్డు కేశెట్టి నవీన్(బిసి జనరల్), 12వ వార్డు కెక్కెర్ల అశోక్‌గౌడ్(జనరల్), 13వ వార్డు చిలువేరు సాంబయ్య(ఎస్‌సి జనరల్), 14వ వార్డు షాహీన్ మీర్జా(జనరల్ మహిళా), 15వ వార్డు బండారు నిర్మల హరినాథం(బిసి మహిళ), 16వ వార్డు ఎండి కుతుబుద్దీన్(జనరల్), 17వ వార్డు ఇమ్మడి రాజు యాదవ్(బిసి జనరల్), 18వ వార్డు జక్కుల కోమల(రేవంత్ యాదవ్), 19వ వార్డు పొందాల ఓం ప్రకాష్(జనరల్), 20వ వార్డు హోట్కర్ ప్రశాంత్(ఎస్‌టి జనరల్)లకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ మంగళవారం టికెట్ ఖరారు చేస్తూ బిఫామ్స్ అందించారు.

# గ్రామ పంచాయతీ ఆవరణలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు

ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం సర్పంచ్ సరిత ఆధ్వర్యంలో ఫిర్యాదుల బాక్సును ఏర్పాటు చేశారు. గ్రామంలోని సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకురావడంలో మౌఖికంగా చెప్పడానికి ఇబ్బందులు ఎదుర్కొనే వారు నేరుగా తమ ఫిర్యాదులను రాసి ఫిర్యాదు బాక్సులో వేయవచ్చని తెలిపారు. ప్రతి సోమవారం ఫిర్యాదు బాక్సులను తెరిచి అందులో వచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని సరిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, కార్యదర్శి స్వాతి, వార్డు సభ్యులు శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మృతి పట్ల మెట్ పల్లి సర్పంచ్ సంతాపం

ప్రజాపక్షం/కాళేశ్వరం:మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు జామున మృతి చెందడం పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా మెట్ పల్లి సర్పంచ్ వెన్నపురెడ్డి సంజీవరెడ్డి సంతాపం వ్యక్తం చేసారు.గతంలో మంథని ఎమ్మెల్యేగా మంథని నియోజకవర్గం ప్రజలకు ఆయన ఎనలేని సేవలు అందించారని, అప్పటి అధికార టిడిపి పార్టీలో ఆయనతో కలిసి క్రియాశీలకంగా పనిచేసిన గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# 12న సార్వత్రిక సమ్మె



ప్రజాపక్షం/తొర్రూరు : దేశ కార్మిక వర్గానికి అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 12న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి కార్మికులతో కలిసి సమ్మె పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. పట్టణ కేంద్రంలోని మున్సిపల్ హమాలీ, ఆటో అడ్డాలపై పోస్టర్లను అంటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గ్రామీణ కూలీలకు ఉపాధిని కల్పించే చట్టాన్ని రద్దు చేసి జీరాంజీ పేరుతో స్కీంను ప్రకటించడం, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు మోదీ ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తుందన్నారు. వ్యవసాయ రంగంలో కార్పొరేట్ శక్తుల ఆధిపత్యం కోసం విత్తన బిల్లులను ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదించే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యమైన డిమాండ్ల పరిష్కారం కోసం కోట్లాదిమంది ప్రజలు వీధుల్లోకి వచ్చి తమ నిరసనను తెలియజేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దిగిరాకపోతే నిరవధిక సమ్మె చేయటానికి కూడా కార్మిక వర్గం సిద్ధపడాలని సూచించారు. లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ తొర్రూరు ఏరియా కమిటీ అధ్యక్షులు శ్రీరాం పుల్లయ్య, జిల్లా నాయకులు అర్వపల్లి వెంకన్న, లక్ష్మయ్య, శ్రీరాములు, వెంకన్న, చంద్రయ్య, వెంకటసాయిలు, లక్ష్మి, యాకమ్మ, వెంకటలక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం



ప్రజాపక్షం/తొర్రూరు :బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపిపార్టీ బలపర్చిన అభ్యర్థులకు రాంమోహన్‌రెడ్డి పార్టీ కార్యాలయంలో బీ ఫామ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపిఅభ్యర్థుల విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. మున్సిపాలిటీ వార్డు అభ్యర్థులు బిజెపిప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు పెండ్ల రాజేశ్, పూసాల రజిత శ్రీమాన్, పల్లె కుమార్, తూర్పాటి సాయి ముకేశ్, తూర్పాటి మెండీస్, గట్ల శ్రావణి భరత్, మంగళపల్లి యాకయ్య, గంధం శ్యామల రాజు, అలిసేరి సునిత రవిబాబు, జలగం రవి, కాగు నవీన్, రాయపురం సుప్ప, కాసోజు ఉమారాణి, చెన్నోజు శ్రీదేవి విజయ్‌కుమార్, కొలుపుల సుజాత శంకర్, నడిగడ్డ సందీప్, శేఖర్, అనిల్, రవి, శ్రవణ్, ప్రశాంత్, నవీన్, శ్రీనాథ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో వికలాంగులకు అన్యాయం

ప్రజాపక్షం/గూడూరు;కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగులకు అన్యాయం జరిగిందని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి అన్నారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో వికలాంగుల పోరాట సమితి గూడూరు మండల అధ్యక్షుడు గుగ్గం ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లాకార్యదర్శి రుద్ర తిరుపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగులకు అధికంగా బడ్జెట్ నిధులు కేటాయించకపోవడం వికలాంగులకు తీరని అన్యాయం చేసినట్లేనని వికలాంగులకు 300 రూపాయలు మాత్రమే పింఛన్ ఇస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2026—2027 ఆర్థిక మాసానికి వికలాంగులకు ఉచిత పరికరాల కోసం 50 వేల కోట్లు ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈసందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డికి మహిళ శిశు వికలాంగుల శాఖ మంత్రి ధనసరి సీతక్క కు జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ధన్యవాదాలు తెలిపారు. ఈఎన్నికల లోపే ఇచ్చిన మాట కోసం ఏప్రిల్ నెలలో అమలయ య దిశగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు కృషి చేయాలని అన్నారు. వికలాంగులకు 6000 రూపాయలు వృద్ధులకు నాలుగు వేల రూపాయల పెన్షన్ కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో శ్రీరాములు ఉమ సంపత్ బోల్లం లక్ష్మణ్ బుదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమరులైన సౌమ్యకు గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లో నివాళి





ప్రజాపక్షం/గూడూరు;నిజామాబాద్ జిల్లాలో గంజాయి స్మగ్లర్ల దాడిలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లో ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు సంతాప సభలో సిఐ భిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరై సౌమ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ సౌమ్య ప్రాణాలు పోతున్న విధి నిర్వహణ మరువలేదని ఆమెమృతి కుటుంబానికి డిపార్ట్మెంట్ కి తీరనిలోటని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గంజాయి స్మగ్లింగ్ నిర్మూలనకు ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మరింత అప్రమత్తలతో పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

**ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు టి డబ్ల్యూ జేవీ సంతాపం**

నిజా మాబాద్ జిల్లా గంజాయి స్మగ్లర్ల దాడిలో విధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యప్రాణాలు కోల్పోవడం పట్ల ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ టిడబ్ల్యూ జేవీ మహబూబాబాద్ జిల్లా కమిటి సంతాపం వ్యక్తం చేశారు.మంగళవారం గూడూరు మండల కేంద్రంలో కానిస్టేబుల్ సౌమ్యకు నివాళులర్పించి అనంతరం జిల్లా అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయిల వ్యసనాలకు జీవితాలను నాశనం అవుతున్నాయని యువతకు సూచనలు చేశారు.గంజాయి అక్రమాలకు తావు లేకుండా ఏర్పడుటకు కృషి చేస్తున్న ఎక్సైజ్ శాఖ నిరతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికితీస్తుంది

ప్రజాపక్షం/గూడూరు/కొత్తగూడ;తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీసేందుకు దోహదపడతాయని కొత్తగూడ ఎంపీడీవో మన్సూర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని స్పోర్ట్స్ పాఠశాల ఆవరణలో జరిగిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలను ఎంపీడీవో ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు అలవాటుతాయని అన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు పంపించేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో పాల్గొని మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆంకాంక్షించారు.ఈకార్యక్రమంలో పిఈటీలు క్రీడ నిర్వహకులు వివిధ శాఖ అదజకారులు విద్యార్థులు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిఎస్ సిపిఎస్ ఇయు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

## సీపీఎస్ ఉద్యోగులకు ఓపిఎస్ వర్తింపజేయాలని డిమాండ్

ప్రజాపక్షం/గూడూరు/కొత్తగూడ;తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏ వాయిదాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిచంద్ర డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడ మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయలలో జరిగిన సంఘ సభ్యత్వ నమోదు చేశారు ఈసందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏలను వాయిదాల రూపంలోచెల్లించడం బాధకరమని ప్రభుత్వం సకాలంలో వీటిని చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడం వల్ల ప్రస్తుతం అవి 60కి చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈవాయిదాల ద్వారా రావలసిన మొత్తం సుమారు 1200కోట్లకు చేరడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేస్తున్న 700 కోట్ల నిధులతో భాగంగా ఈనెల తప్పనిసరిగా సీపీఎస్ బకాయిల కోసం కేటాయించాలని కోరారు.ఈకార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయు మండల అధ్యక్షుడు వాసం ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి సువర్ణపాక కృష్ణ మండల బాధ్యులు జాడి ప్రభాకర్ సుభాష్ మహిళ కార్యదర్శి రాజేంద్ర వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను సన్మానించిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

ప్రజాపక్షం/ములుగు:మేడారం మహా జాతరలో గద్దెల పునర్నిర్మాణంలో అహర్నిశలు శ్రమించి అక్కడే ఉంటూ పనులు పర్యవేక్షించి మేడారం జాతరను విజయవంతం చేసిన కలెక్టర్ దివాకర్ టిఎస్ ఐఏఎస్‌ను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఘనంగా సన్మానించారు. వారికి అసోసియేషన్ డైరీ అందజేశారు. అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, రెవెన్యూ అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం సంపత్‌రావు, సెక్రటరీ జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కొమురయ్య, సంఘ నాయకులు సందీప్, రహీం, అహ్మద్, దేవేందర్రావు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన రాష్ట్ర గిరిజన బంజారా నాయకుడు

ప్రజాపక్షం/ములుగు:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సమక్షంలో రాష్ట్ర గిరిజన బంజారా నాయకులు పోరిక రాజ్‌నాయక్, బిసి సెల్ యూత్ నాయకులు నాగరాజులకు మంత్రి సీతక్క కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్, మాజీ జడ్పి కోఆప్షన్ మెంబర్ రియాజ్ మీర్జా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సమ్మయ్య, మైనారిటీ నాయకులు కుతుబుద్దీన్, యూత్ నాయకులు ప్రశాంత్, రాకేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## సతి గెలుపు కోసం పతి ప్రచారం



**ప్రజాపక్షం/గజ్వేల్:**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల బరిలో 13వ వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా పల్వనూరి కల్పనా రెడ్డి బరిలో ఉండగా, ఆమె గెలుపు కోసం భర్త రవీందర్ రెడ్డి చెమటోడ్చుతున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటు వేయాలని అభ్యర్థిస్తుండగా, విద్యావంతురాలైన కల్పనా రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. ప్రత్యర్థి పార్టీలతో పోటీపడి ఆమె ప్రచారాన్ని ముమ్మరం చేయగా, మెదక్ ఎంపీ రఘునందన్ రావు 13వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. కాగా అభ్యర్థి కల్పనా రెడ్డి గెలుపు కోసం పట్టణ పార్టీ అధ్యక్షులు మనోహర్ యాదవ్, మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, నేతలు బాల్రెడ్డి తదితరులు వార్డును చుట్టేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసహాయం..



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం చండి గ్రామంలోనిబంగారుగాని దుర్గయ్య అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న సర్పంచ్ ప్రవీణ్‌గౌడ్, ఉపసర్పంచ్ సౌజన్యనరేష్‌తో కలసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. తమ వంతు సహాయంగా రూ. 5వేల ఆర్థికసహాయాన్ని అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎల్లం, కర్రె వీరేశం, షేక్ నలెహాఅబ్దుల్‌లతీఫ్, బంగారుగని వెన్నెలనాగరాజు, గంటన్నగారి నవీన్, శివన్నగారి అశోక్, కృష్ణారెడ్డి, శంకరయ్య, మధు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆదరించండి

**ప్రజాపక్షం/నర్సాపూర్:**నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నుంచి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మి రాజు యాదవ్ లను మీ ఇంటి ఆడ బిడ్డగా నన్ను ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలంటూ మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి వార్డు, దుకాణాలలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి రాజు యాదవ్ మాట్లాడుతూ ఆడబిడ్డగా నన్ను ఒక్కసారి ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి మీ ఆడ బిడ్డగా మీ ముందుకు వస్తున్న నన్ను దీవించి గెలిపించాలంటూ నర్సాపూర్ పట్టణంలోని 5వ వార్డులో మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే విధంగా కౌన్సిలర్‌గా గెలిపిస్తే, 5వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మీ ముందు ఉంచుతానని ఇచ్చిన మాట ప్రకారం వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, చిన్న మల్లేష్, శ్రావణ్, సురేష్, కుటుంబ సభ్యులు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు మున్సిపాలిటీల్లో అభ్యర్థుల తుది జాబితా విడుదల

### మెదక్ జిల్లాలో 75 వార్డులు 289 మంది

### 123 మంది నామినేషన్ల ఉపసంహరణ

### నేటి నుంచి జోరందుకోనున్నా ఎన్నికల ప్రచారం

**ప్రజాపక్షం/మెదక్:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మెదక్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో నామినేషన్ల దాఖలు, స్క్రూటిని, అభ్యంతరాల స్వీకరణ, నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను మంగళవారం విడుదల చేశారు. జిల్లాలోని మెదక్, రామయంపేట్, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీలల్లో 75 వార్డులు ఉన్నాయి. 289 మంది అభ్యర్థుల ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. 123 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు. జిల్లాలో 75 వార్డులకు మొత్తం 668 మంది నామినేషన్లు దాఖలు చేశారు. 123 మంది నామినేషన్లు ఉపసంహరణ చేసుకోగా, జిల్లాలో 289 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటి చేస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్ ఎస్, బిజేపీ పార్టీలు తమ అభ్యర్థులకు బీఫాంలు అందజేశారు. నేటి నుంచి జిల్లాలోని మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రచారం జోరందుకోనుంది. మెదక్ మన్సిపాలిటీలో 32 వార్డులు, నర్సాపూర్ లో 15 వార్డులు, తూప్రాన్ లో 16 వార్డులు, రామాయంపేటలో 12 వార్డులు ఉన్నాయి. జిల్లాలో మొత్తం 75 వార్డుకు 150 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మెదక్ జిల్లాలో 11 వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 87,615 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.




13 న ఎన్నికల కౌంటింగ్ నిర్వహించి అదే రోజున ఫలితాలను వెల్లడించనున్నారు. మెదక్ మున్సిపాల్టీలో మొత్తం 32 వార్డులకు 113 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇందులో 32 వార్డు అభ్యర్థి గోదల మానస సాయిరాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా ఇందులో బిఆర్ఎస్31 కాంగ్రెస్ 32 బిజెపి 27 ఎంఐఎం పార్టీ 05 బీఎస్పీ 12 మంది స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. అలాగే నర్సాపూర్ మున్సిపాల్టీలో మొత్తం 15 వార్డులు ఉండగా 63 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటిలో ఉన్నారు. తూప్రాన్ మున్సిపాల్టీలో మొత్తం 16 వార్డులు ఉన్నాయి 64 మంది అభ్యర్థులు పోటీ చేయనున్నారు. అందులో 16 కాంగ్రెస్, 16 బిఆర్ఎస్, 16 బీజేపి, 01 బీఎస్పీ, 04 ఏఐఎఫ్‌బి, 01 ఇతరులు, 10 స్వతంత్ర అభ్యర్థి ఎన్నికల బరిలో ఉన్నారు. రామాయంపేట మున్సిల్టీలో మొత్తం 12 వార్డులకు గాను 49 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీలో ఉన్నారు. అందులో 12 కాంగ్రెస్, 12 బిఆర్ఎస్, 12 బీజేపీ, 01 జనసేన, 12 మంది స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేయనున్నారు.

## సాంఘిక శాస్త్ర పోటీ పరిక్షల్లో ధూల్మిట్ట విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** విద్యార్థుల స్థాయి నుండే విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసే మంచి వేదికలు ప్రతిభ పోటీ పరిక్షలు అని ధూల్మిట్ట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. కరుణాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం (టిఎస్ఎస్‌టిఎఫ్) ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ప్రతిభ పరీక్షలో 87 మార్కులతో ధూల్మిట్ట పాఠశాల విద్యార్థిని బి.వర్షిని మూడవ ర్యాంకు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థిని బి.వర్షిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయూలు అభినందించారు. రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్షలో కూడ వర్షిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, సిద్దిపేట జిల్లాకు, ధూల్మిట్ట పాఠశాలకు మంచిపేరును తీసుకరావాలని కోరారు. విద్యర్థుల జిజ్ఞాసను తెలుసుకుని వారిని ప్రోత్సహించడంలో కృషి చేసిన, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు సుద్దాల రంజిత్ కుమార్, నాగులపల్లి రాములును ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఇదే పాఠశాల నుండి ఇదే ప్రతిభ పరిక్షలో 4వ ర్యాంక్‌కు పి.హారిక, 7వ ర్యాంక్ టి.రమ్య సాధించడంపట్ల ఉపాధ్యాయూలు హర్షం వ్యక్తం చేశారు.



## ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కొడకండ్ల:** నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి జన్మదినవేడుకలను కొడకండ్ల మండల పార్టి అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు, మార్కెట్ డైరక్టర్లు, నాయకులతో కలిసి సురేష్ నాయక్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, నియోజకవర్గ యూత్ నాయకులు, మండల నాయకులు, ఏఎంసీ డైరక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

**పాలకుర్తి:** స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, నాయకులు



కుమారస్వామి. నాగన్న, భాస్కర్, రమేష్, మదార్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**దేవరుప్పుల:** నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు కేకును కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు ధర్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సురేష్‌బాబు, మండల యూత్ అధ్యక్షుడు వెంకన్న, నాయకులు నాగరాజు, సజ్జన్, గణేష్, రసూల్, ఉమేష్, యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన చరిష్మా సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల భీమారంలో ఇంటర్ చదువుతున్న విద్యార్థినీ బాక్సింగ్‌లో 69వ ఎస్‌జీఎఫ్ఐ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ శీలం పార్థసారథి తెలిపారు. విద్యార్థినిని మాజీ ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ స్వామి చరణ్, మాజీ బాక్సింగ్ జిల్లా సెక్రటరీ నర్సింహులు, కోచ్‌లు రమేష్, శాంసన్, కళాశాల ప్రిన్సిపల్ సుభాషిణి, పీఈటీ వనమాల, ప్రియదర్శిని, కళాశాల బృందం, సర్పంచ్ మమత సోమయ్య, ఉప సర్పంచ్ రాజు, ప్రజాప్రతినిధులు, తల్లి దండ్రులు, బంధువులు అభినందించారు.

## సరిహద్దు బ్రిడ్జ్ పరిశీలించిన కామారెడ్డి పిఆర్‌డిఇ



**ప్రజాపక్షం/నిజాంపేట్:**రెండు జిల్లాల సరిహద్దులో గల బ్రిడ్జి ప్రమాదంలో ఉంది. నిజాంపేట మండలం నంద గోకుల్ గ్రామం నుండి ఇస్సానగర్ వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న బ్రిడ్జ్ గత కొన్ని నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు బ్రిడ్జి కింది భాగం పూర్తిగా కొట్టుకుపోయి కూలిపోయే దశలో ఉంది. దీంతో స్పందించిన కామారెడ్డి పీఆర్డీఈ స్వామిదాస్ బ్రిడ్జినీ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బ్రిడ్జ్ కింది భాగం పూర్తిగా కొట్టుకుపోవడంతో ఈ రోడ్డుపై భారీ వాహనాలు వెళ్ళవద్దని ఆయన హెచ్చరించారు. సమస్యను వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోతనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాతూరి భాను ప్రకాష్ రెడ్డి, ఇస్సానగర్ సర్పంచ్ ధర్మాగారి రాజా గౌడ్, నాయకులు పాతూరి బాల్రెడ్డి, వార్డు సభ్యులు కృష్ణ యాదవ్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి గెలిపిస్తుంది

**ప్రజాపక్షం/నర్సాపూర్:**నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ హయాంలో నే అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ.1వ వార్డు అభ్యర్థి ఆరట్ల సంగీత మల్లేష్.కు మద్దతుగా ఎమ్మెల్యే హనుమంతపుర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కావాలంటే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చక పోవడంతో ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని అన్నారు. అదే విధంగా రైతుబంధు రైతు రుణమాఫీ మా లక్ష్మి ఆడపిల్లల పెళ్లిలకు తులం బంగారం ఇవ్వలేదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్ రెడ్డి, సింగేపల్లి గోపి, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, రింగుల ప్రసాద్, జ్ఞానేశ్వర్, చంద్ర శేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్‌కి గుణ పాఠం చేప్పాలి..

**ప్రజాపక్షం/చేర్యాల:**ఎన్నికల హయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి ఓటుతో తగిన గుణ పాఠం చెప్పాలని జనగామ ఎంల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.మంగళవారం చేర్యాల మున్సిపల్ పరిధిలోని 1,2,3,10,11,12 వార్డుల్లో బీఆర్ఎస్ ,సిపిఎం అభ్యర్థుల పక్షాన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల హయంలో తులం బంగారం,విద్యార్థులకు స్కూటీలు,పెన్షన్ పెంపు,మహిళలకు రూ. 2500లు తదితర హామీలను అమలు చేయలేదని అన్నారు.అలాంటి లబ్దిదారులు ఎవరైనా ఉంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని లేని పక్షంలో బీఆర్ఎస్‌కు మీ అమూల్యమూనా ఓటు వేసి అత్యధిక మెజారీటీతో గెలిపించాలని కోరారు.పొత్తులో భాగంగా 3 వార్డు అభ్యర్థి కంకి కొడవలి సుత్తె గుర్తుకు మిగిలిన ఐదు వార్డుల్లో కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## దుబ్బాక గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడాలి

ప్రజాపక్షం/దుబ్బాక:దుబ్బాక ఉద్యమాల గడ్డ అని, దుబ్బాకలో గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దుబ్బాక మున్సిపాలిటీ కౌన్సిలర్ 20 మంది అభ్యర్థుల పేరులను అధికారికంగా ప్రకటించారు. దుబ్బాక ప్రజలు అభివృద్ధితో పాటు ఆత్మగౌరవాన్ని కోరుకుంటారన్నారు. కేసీఆర్ నాయకత్వం వచ్చిన తర్వాతే మల్లన్నసాగర్ నిర్మాణంతో సాగునీరు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో దుబ్బాకలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. దుబ్బాక మున్సిపాలిటి బిఆర్ఎస్ అధ్యకుడుగా ఇల్లెందుల శ్రీనివాస్‌ను నియమించారు.

# ప్రజలపై భారాలను మోపిన కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకించాలి

## రైతుకూలి సంఘం డిమాండ్




**ప్రజాపక్షం/నిజాంపేట్ :** కేంద్ర సర్కార్ ప్రవేశ పెట్టిన 2026–27 బడ్జెట్ బడా కార్పొరేట్లకు లాభాలను,కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు అంతులేని భారాలను మోపుతున్నది. ప్రధాని మోదీ, బిజెపి పెద్దలు చెపుతున్నట్లు ఇది దేశ వికాసానికి ఎంత మాత్రం తోడ్పడదు. సరుకులు, సేవలను ఉత్పత్తి చేసే వర్గాలకు కాకుండా, వాటిని ఉత్పత్తి చేయించే వర్గాలకు ప్రభుత్వాలు మద్దతు ఇచ్చే దోపిడీ విధానమే ఇది. కోట్లాది శ్రమజీవుల పొట్టలు కొట్టి కార్పొరేట్ వర్గాలకు దోచి పెట్టె ఈ బడ్జెట్ దేశాన్ని మరింత సంక్షోభంలోకి నేడుతుంది.ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ వంద కోట్లకు పైగా ఉన్న దేశ పేద ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రత్యేకించి అసంఖ్యాకంగా గల పేద, నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు కష్టాలను, ఇతి బాధలను తెచ్చి పెడుతున్నదని రైతుకూలీ సంఘం స్పష్టంగా ప్రకటిస్తుంది. ఈ బడ్జెట్ అంకెలగారడీ మాయాజాలాన్ని తలపిస్తున్నది. దేశాన్ని మరింత అప్పుల ఉబిలోకి దించుతున్నదని స్పష్టం చేస్తున్నది. ఈ బడ్జెట్ ప్రతి మనిషి పై దాదాపు లక్షన్నర రూపాయలఅప్పును మోపుతున్నది. ఉపాధి హామీపథకంలోని పేదలకుగల చట్టపరమైన హక్కునుతీసివేసి, ఆఖరికి దాని పేరును సైతం మార్చిన మోడీ సర్కార్, ఇప్పుడు బడ్జెట్ లో కేటాయించిన నిధులు కొత్త పనుల కోసం కాదు, పాత బాకీల చెల్లింపులకే సరిపోతాయని గ్రహించాలి. 125 పనిదినాల హామీ ఆచరణ సాధ్యం కానిది. పాత బాకీల చెల్లింపు కలిపి అందుకోసం మూడు లక్షల కోట్లు కావాలి. కానీ 95,000 కోట్ల కేటాయించి చేతులు దులుపుకుంది. నిజానికి ఇది కోట్లాది పేదలను అధికారికంగానే మోసం చేయడం. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చి గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగాన్ని పెంచి, కార్పొరేట్ కంపెనీలకు కారుచౌకగా కూలీలను సరఫరాచేసే కుట్రకు ఇది తెరలేపుతున్నది. తెలంగాణ రాష్ట్రానికి ఈ బడ్జెట్ మొండి చేయి చూపింది. గతంలో చేసిన బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ హామీ గురించి గాని, కాజిపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గురించి గాని, నీటి ప్రాజెక్టులు, రహదారుల ప్రతిపాదనలు గాని ఈ బడ్జెట్ లో లేవు. రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ తెలంగాణకు పూర్తిగా మొండి చేయే చూపారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రానికి ఎంతగానో నిధుల్ని, పథకాలు ప్రకటించకుండా మోదీ ప్రభుత్వం కక్ష గట్టి వ్యవహరిస్తునది. రాష్ట్రాల హక్కులను హరిస్తున్నది. ఇది పేదల బడ్జెట్ కాదు. కార్పొరేట్ బడ్జెట్ మాత్రమే! ఇది ప్రపంచ బ్యాంకు విధానాలకు అద్దం పట్టిన బడ్జెట్. అది నిర్దేశించే అదునాతన దోపిడీ విధానానికి పాల్పడేది మాత్రమే. ఈ ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల బడ్జెట్‌పై కార్మికులు, రైతులు, కూలీలు, విద్యార్థులు, యువకులు, మహిళలు ఎవ్వరు భ్రమలకు, ఆశలకు లోనూ కారాదు. పుట్టెడు కష్టాలకు, అంతులేని సమస్యల పరిష్కారానికి పోరాడటం తప్ప మరో మార్గంలేదు. అందుకోసంప్రజలు పోరాటలకు ముందుకు రావాలని రైతుకూలీ సంఘం (ఆర్‌సిఎస్) కోరుతున్నది. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల నాగి రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు వెల్తురు సదానంద, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనాల స్వామి, రాష్ట్ర కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల బరిలో 92 మంది



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ మున్సిపాలిటీ 2వ విడత మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంగళ వారం ఉపసంహరణ అనంతరం 92 మంది ఎన్నికల బరిలో ఉన్నట్లు మన్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ తెలిపారు. హుస్నాబాద్ మున్సిపల్‌లో 20 వార్డులకు గాను 149 నిమినేషన్లు వచ్చాయి . పరిశీలన అనంతరం , మంగళ వారం 52 మంది ఉపసంహరించుకొగా అధికార విపక్షాలు స్వతంత్రులు మొత్తం కలిపి 92 మంది పొటిలో ఉన్నట్లు కమీషనర్ తెలిపారు

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకురాలు**

హుస్నాబాద్ మున్సిపాలిటీ 2 విడత మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని 40 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో కొన్ని కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల పరిశీలకురాలు అయేషామస్రత్‌ఖానమ్ కమిషనర్, స్థానిక ఎస్ఐ లక్ష్మ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

# మిట్టపల్లిలో ''ప్రజాబాట''...



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ సిద్దిపేట రూరల్ ఎడిఇ శ్రీనివాస్‌లు, గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలోని విద్యుత్ సమస్యలపై ప్రజాబాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా విద్యుత్ శాఖ అధికారి సూచనలతో ప్రతి మంగళవారం,గురువారం,శనివారములలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,సమస్యలు గుర్తించి అవసరమైన పనులను వెంటనే పూర్తి చేస్తున్నామన్నారు. ఈ రోజు మిట్టపల్లి గ్రామంలో ఎక్స్‌టెన్షన్ ఆఫ్ పోల్స్ 10,10 చోట్ల లూజ్‌వైర్లను గుర్తించామని, అదనంగా ఒక ట్రాన్స్‌ఫార్మర్ అవసరమని ప్రాథమికంగా గుర్తించామన్నారు. త్వరలోనే గ్రామంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎఇ శ్రీధర్‌రెడ్డి, సీనియర్ లైన్‌మెన్ తానాజీ, లైన్‌మెన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎఎల్ఎం హరీష్, పంచాయతీ సెక్రెటరీ విజయ్, నాయకులు కిషన్, జెపి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీ ఫాంలు అందజేత

**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను మంగళవారం మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ప్రకటిస్తూ బిఫాంలు అందజేశారు. 1వ వార్డు నుండి కప్ప మమత మహేష్, 2వ వార్డు నుండి శేహనాజ్ సమీర్, 3వ వార్డు నుండి జంగం రమేష్ గౌడ్, 4వ వార్డు నుండి మహమ్మద్ షరీఫ్, 5వ వార్డు నుండి సారిక శ్రీనివాస్ రెడ్డి, 6వ వార్డు నుండి గాడిపల్లి నవ్యశ్రీ, 7వ వార్డు నుండి మన్నెం విష్ణువర్ధన్ రెడ్డి, 8వ వార్డు నుండి గుగులోతు రమేష్, 9వ వార్డు నుండి శేరిపల్లి ఉపేందర్ రెడ్డి, 10వ వార్డు నుండి గౌరప స్వామి, 11వ వార్డు నుండి షిరీన్ బేగం, 12వ వార్డు నుండి వెల్దండ నర్సింహ రెడ్డి, 13వ వార్డు నుండి రాయగారి సంతోష, 14వ వార్డు నుండి గుంటుకు లక్ష్మి శ్రీనివాస్, 15వ వార్డు నుండి నక్క సంతోషి రాములు గౌడ్, 16వ వార్డు నుండి నాయిని సత్యలక్ష్మి యాదగిరి, 17వ వార్డు నుండి గాజుల భారతమ్మ చంద్రమౌళి, 18వ వార్డు నుండి సయ్యద్ మతిన్, 19వ వార్డు నుండి మునవర్ అలీ, 20వ వార్డు నుండి వంటేరు కొండల్ రెడ్డిలను ప్రకటించి బిఫాం లు అందజేశారు.

# దాతృత్వం ఉన్నప్పడే సమాజం ప్రగతి...

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రతీఒక్కరు దాతృత్వం, సేవాగుణం కలిగి ఉన్నప్పుడే సమాజం ఎంతో కొంత ప్రగతి సాధిస్తుందని మున్నూరుకాపు రాష్ట్ర అద్యక్షులు పుట్టం పురుషోత్తంరావు పటేల్ అన్నారు. రాష్ట్ర కార్యాలయంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు మున్నూరుకాపు ఫౌండేషన్ ట్రస్టు సభ్యులు కల్లూరి హనుమంత రావు కోకపేటలో ఆత్మభవన నిర్మాణం వేగవంతానికి రూ. 5లక్షలు తన కుటుంబీకులను సభ్యులుగా చేర్చి భవనానికి రాష్ట్ర అద్యక్షులు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్నపటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

## కాంగ్రెస్ అభ్యర్థి వంకమాల జ్యోతి



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని15.వ వార్డు నుంచి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంకమాల జ్యోతి సాయికుమార్ లను మీ ఇంటి ఆడ బిడ్డగా నన్ను ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలంటూ మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి వార్డు, దుకాణాలలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వంకమాల జ్యోతి, సాయి కుమార్ మాట్లాడుతూ, ఆడబిడ్డగా నన్ను ఒక్కసారి ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి మీ ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న నన్ను దీవించి గెలిపించాలంటూ నర్సాపూర్ పట్టణంలోని 15వ వార్డులో మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకమాల, రాజు, వంకమాల నర్సింలు, పల్లె హరికృష్ణ, పోచయ్య, మల్లేష్ యాదవ్ తో కుటుంబ సభ్యులు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ సమస్యలను పరిష్కరించే దిశగా పబ్లిక్ టీవీ పనిచేయడం అభినందనీయమని దేవరుప్పుల ఎస్ఐ సృజన్‌కుమార్ అన్నారు. మంగళవారం ఎస్ఐ సృజన్‌కుమార్ పబ్లిక్ టీవీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సదానందం సదానందం, పోలీస్ కానిస్టేబుల్స్ యాకూబ్, అశోక్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల బరిలో 329 మంది అభ్యర్థులు

## స్వతంత్రులకు గుర్తులు కేటాయింపు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాల్టీలు గజ్వేల్. దుబ్బాక. హుస్నాబాద్, చేర్యాల పరిధిలో నామినేషన్ల ఉపసంహరణ ఆనంతరం 72 వార్డులకు 329 అభ్యర్థులు బరిలో నిలిచారు. దుబ్బాక మున్సిపాల్టీలో అత్యధికంగా 105 అభ్యర్థులు, గజ్వేల్‌లో 88, హుస్నాబాద్‌లో 92, చేర్యాలలో అత్యల్పంగా 44 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి రోజు ప్రధాన పార్టీలు తీవ్ర బుజ్జగింపులు చేపట్టినప్పటికి కొంత మంది మాత్రమే నామినేషన్లు ఉప సంహరించకున్నారు. ప్రధాన పార్టీలకు కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు రెబల్స్ బెడద తప్పేలా లేదు. ముఖ్యంగా దుబ్బాకలో బిఆర్ఎస్‌కు పెద్దఎత్తున రెబల్స్ బరిలో నిలిచినట్లు సమాచారం. అలాగే హుస్నాబాద్‌లో కాంగ్రెస్, గ జ్వేల్‌లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలో రెబల్స్ బెడద ఉం ది. సిపిఐ పార్టీ హుస్నాబాద్‌లో 3 స్థానాలు, గజ్వేల్, దు బ్బాక. చేర్యాలలో పోటీ చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన, ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో ప్రధానంగా బిరఎస్, కాంగ్రెస్‌ల మధ్య పోటీ నెలకొంది. హుస్నాబాద్, దుబ్బాక. గజ్వేల్, చేర్యాల మున్సిపాల్టీలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు హోరాహోరిగా తలపడనున్నాయి. వారం రోజుల్లో ప్రచార గడు వు ఉండటంతో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తమ సర్వశక్తులు ఒడ్డి ప్రచారం నిర్వహించే అవకాశం ఉంది. హుస్నాబాద్ మున్సిపల్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎలాగైనా మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునేందుకు తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. చేర్యాలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, దుబ్బాకలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, గజ్వేల్‌లో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నర్సారెడ్డిలు మున్సిపల్ పీఠాన్ని హస్తగతం చేసుకోవటానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అలాగే బిఆర్ఎస్ పక్షాన ఎమ్మెల్సీ యాదవరెడ్డి, నియోజకవర్గం ఇంచార్జి వం టేరు ప్రతాప్‌రెడ్డిలు సైతం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో మున్సిపాల్టీలను ఏ పార్టీ చేజిక్కుకుందో తెలుసుకునేందుకు మరి కొన్నిరోజులు వేచిచూడాల్సిందే .

# మోదీ ప్రభుత్వ విధానాలకు 12న దేశవ్యాప్త సమ్మె

## అధికారులకు సమ్మె నోటీసులు అందజేసిన ఆశావర్కర్లు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 12న దేశావ్యాప్త సమ్మె నిర్వహించడం జరుగుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం శివ్వంపేట మండల ఆశా వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 12న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నట్టు ఎంపిడిఓ, మండల వైద్యాధికారులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం కార్మికులు సాధించుకున్న హక్కులు, చట్టాలను తొలగిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం అన్యాయమని మండిపడ్డారు. కేంద్రం పూర్తిగా అదాని, అంబానీలకు చాకిరి చేస్తూ దేశ సంపదను ధారదత్తం చేయడం కోసమే లేబర్‌కోడ్‌లను తీసుకువచ్చారని అన్నారు. ప్రస్తుతమున్న పనిగంటలను మారుస్తూ 12 గంటలు పనిచేయాలని కోడ్స్ చెబుతుంటే రాచరిక పరిపాలనగా మార్చుతున్నారని మండిపడ్డారు. ప్రతిగ్రామం నుంచి ఢిల్లీ వరకు సమ్మె ప్రభావం చూపించాలని అన్నారు. కార్మికులు, రైతులు, పేదలు, కూలీలు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ కోశాధికారి వసంత, శ్రీకాంత్, నర్సింలు, ఆశావర్కర్ల సంఘం మండల అధ్యక్షులు గోపమ్మ, రేణుక, భూలక్ష్మి , మాధవి, మంజుల, సబిత, వెంకటలక్ష్మి , అనసూయ, లక్ష్మి , వరమ్మ, నిర్ల, శ్యామల, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి మున్సిపల్‌పై బిఆర్‌ఎస్ జెండా ఎగురుతుంది

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**భూపాలపల్లి మున్సిపల్ అభ్యర్థుల ఎంపికలో బిఆర్‌ఎస్ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించిందని శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిలు అన్నారు. మంగళవారం భూపాలపల్లి బిఆర్‌ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ల పోటీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసి అభ్యర్థులకు బిఫాంలు అందించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ భూపాలపల్లిలో 30 వార్డులకు 16 వార్డులు బిఆర్‌ఎస్ బిసిలకు కెటాయించి 52శాతం సీట్లు ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ బిసిలకు రాజకీయంగా 42 శాతం కల్పిస్తామని చెప్పి ఆమాటను తుంగలో తొక్కిందని అన్నారు. బిసిల అభ్యున్నతి కోసం బీఆర్‌ఎస్ కట్టుబడి నిధులు కెటాయిస్తే ఇప్పటి పాలకులు తన ఊరికి తీసుకెల్లారని ఆరోపించారు. సింగరేణి కార్మికులు ఉండేప్రాంతం కావున కార్మికులకు సీట్లు కెటాయించామని అన్నారు. సింగరేణి కార్మికులు బీఆర్‌ఎస్‌కు మద్దతు పలుకాలని కోరారు. వార్డుల వారిగా 30 మంది బి ఆర్ ఎస్ అభ్యర్థుల వివరాలు 1వ వార్డు సెగ్గం వెంకట రాణి సిద్ధు,2వ వార్డు కోలా రాజమల్లు, 3వ వార్డు పిల్లలమర్రినారాయణ,4వ వార్డు తాళ్లపల్లి శశికాంత్ గౌడ్, 5వ వార్డు కట్ల పూర్ణ చందర్,6వ వార్డుఎడ్ల మౌనిక, 7వ వార్డురత్నం సుమంజలి, 8వ వార్డు బేజల శ్యామల,9వ వార్డుపిల్లి వేణు, 10వ వార్డు గండ్ర శోభ, 11వ వార్డు మోతే రాజు,12వ వార్డు బొంతల సతీష్ కుమార్, 13వ వార్డు మామిడి కుమార్, 14వ వార్డు దొంగల స్వరూప,15వ వార్డుదారా పూలమ్మ,16వ వార్డు జ్యోతుల మంజుల,17వ వార్డుబెతోజు వజ్రమనీ,18వ వార్డు గ్యాధాంగి తిరుపతి,19వ వార్డు మాడ హరీష్ రెడ్డి,20వ వార్డు నెగావత్ ప్రభాకర్,21వ వార్డు ఆంగోత్ స్వాతి,22వ వార్డు బుర్ర రమాదేవి,23వ వార్డు రాయిశెట్టి పద్మ, 24వ వార్డు మేకల రజిత, 25వ వార్డు స్రవంతి రేగుల, 26వ వార్డు పెటాకుల రమాదేవి,27వ వార్డు వాసాల ఈశ్వరమ్మ,28వ వార్డు నరేందర్ భోగం,29వ వార్డు గండ్ర హరీష్ రెడ్డి, 30వ వార్డు జక్కం రవి కి టిక్కెట్లు బి ఫారాలు అందజేశారు.బలహీన వర్గాలకు 16 సీట్లు అంటే 52 శాతం టికెట్లు ఇచ్చిన ట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రమేష్, మాజీ పిఎసిఎస్ చైర్మెన్ మేకల సంపత్, రఘుపతిరావు, హరిబాబు, కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.




# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సుందర్ రాంరెడ్డి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని నిర్మాల గ్రామానికి చెందిన ఎండీ జమాల్ మృతిచెందగా విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పరామర్శించి వారి మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట గ్రామ సర్పంచ్ సంధ్యారాణి, నవీన్, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు జలంధర్‌రెడ్డి ఉన్నారు.

# అభ్యర్థుల జాబితాను ప్రకటించిన అడ్లూరి

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను మంగళవారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ప్రకటించి బీఫారం లు అందించారు.పురపాలక ఎన్నికల్లో ధర్మపురి మున్సిపల్ పరిధిలోని 15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీచేసేందుకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు ఆసక్తి చూపారు. అందరినీ సమన్వయ పరుస్తూ మంగళవారం అభ్యర్థులను ఫైనల్ చేశారు.మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకునే దిశగా మొదటినుండీ ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్తున్న మంత్రి అడ్లూరి టిక్కెట్ల కేటాయింపు లో తనదైన పద్దతిలో అందరినీ మెప్పిస్తూ వివాదాలకు తెరదించారు.ఈ సందర్భంగా బరిలో నిలిచిన అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.

# బిజెపికి ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి రాజీనామా

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు దొనకొండ నరేష్ బిజెపి ప్రాథమిక సభ్యత్వానికి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పదవికి మంగళవారం రాజీనామా చేశారు.ఈమేరకు నరేష్ తన రాజీనామాకు కారణాలు వెల్లడించారు. తాను గత 20 ఏళ్లుగా భాజపా పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా అన ంతరం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడిగా సేవాలందించానని తెలిపారు. కాగా ధర్మపురి పట్టణంలోని 8వ వార్డు ఎస్సీ మహిళకు కేటాయిస్తూ రిజర్వేషన్ అనుకూలించగా తన సతీమణి లత బరిలో నిలపగా చివరి నిమిషంలో పార్టీ బీపారం ఇవ్వకుండా మోసం చేసారని నరేష్ ఆవేదన వ్యక్తంచేశారు.

# రాత్రి రోడ్లపై వెలుతురు ముప్పు.. ఎవరి బాధ్యత?

**ప్రజాపక్షం/నెక్కొండ:**రాత్రివేళ వాహనం నడపాలంటేనే వాహనదారులకు వణుకుపుడుతుంది. ఎదురుగా వచ్చే వాహనాల హెడ్‌లైట్ల వెలుతురు కళ్లను ముంచెత్తుతూ ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. ద్విచక్ర వాహనదారులు, కార్లు, ఆటోలు, లారీలు, వాహనం ఏదైనా సరే అధిక కాంతి లైట్లు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. గతంలో ఆర్‌టిఓ అధికారులు ప్రతి వాహనంలో హెడ్‌లైట్‌కు సగం వరకు నల్లటి షేడ్(బ్లాక్ కలర్) వేయించే విధానాన్ని కఠినంగా అమలు చేసేవారు. దీని వలన లైట్ కాంతి కిందికి పడుతూ ఎదురుగా వచ్చే వాహనదారులకు స్పష్టత కలిగేది. కానీ ఇప్పుడు ఆ నియమం ఏమైంది? రద్దయిందా? లేక అమలు చేయడం మానేశారా? అన్న సందేహాలు ప్రజల్లో నెలకొన్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లోకి వస్తున్న అధిక పవర్ లైట్లు, మార్పులు చేసిన హెడ్‌లైట్లు రాత్రి రోడ్లను వెలుగుతో కాదు భయంతో నింపుతున్నాయి. రోజూ జరిగే అనేక రోడ్డు ప్రమాదాలకు ఇది ఒక ప్రధాన కారణమన్న అభిప్రాయం వాహనదారుల్లో వ్యక్తమవుతుంది. పోలీసులు డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం



వంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అది అవసరమే కానీ అదే స్థాయిలో హెడ్‌లైట్ నియంత్రణపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు? అన్న ప్రశ్న ప్రజల నుండి వస్తోంది. ప్రభుత్వం, రోడ్డు రవాణా శాఖ, ఆర్‌డిఓ అధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హెడ్‌లైట్లపై పాత నియమాలను పునఃసమీక్షించి, అవసరమైతే మరల అమలు చేయాలని, లేదంటే రాత్రి రోడ్లపై వెలుతురు ప్రాణాతంకంగా మారే ప్రమాదం తప్పదు. వాహనదారుల భద్రతే లక్ష్యంగా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బిఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు శ్రమించాలి

**ప్రజాపక్షం/గజ్వేల్:**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో గెలుపే లక్ష్యంగా బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు శ్రమించాలని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బిఆర్‌ఎస్ తరఫున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులకు నియోజకవర్గ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ బిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో పార్టీ పటిష్టంగా ఉందని, అయితే నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఇంటి గడప తొక్కుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేయాలని స్పష్టం చేశారు. గజ్వేల్ నుండి కెసిఆర్ ప్రాతినిథ్యం వహిస్తుండండతో పార్టీ అధిష్టానం ఇక్కడి గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. బిఆర్‌ఎస్ గెలుపుతో కెసిఆర్ గౌరవం మరింత ఇనుమడింప చేసినట్లు అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బిఆర్‌ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు వంటేరు గోపాల్ రెడ్డి, నేతి చిన్న సంతోష్ గుప్త, మార్కంటి వరలక్ష్మి కనకయ్య, గుంటుకు శిరీష రాజు, గంగిశెట్టి చందన రవీందర్, గోలి మమత సంతోష్ గుప్త, పద్మబాయి నర్సింగరావు, పుల్ల మీన బీరయ్య యాదవ్, ఆరిఫా బేగం, మన్నే రూప వెంకటేష్, కాముని మురళి, కప్ప మమత, బొగ్గుల స్వప్న సురేష్, గుగ్లోతు శివకుమార్, పెద్ది బాలకిషన్, కోట బాపిరాజు, కొలిచెలిమ భవాని, దామరంచ ప్రతాపరెడ్డి, మామిడి శ్రీధర్ లకు బీఫాంలు అందజేశారు.

# గజ్వేల్ అభివృద్ధి కోసం బిఆర్‌ఎస్‌కి అండగా నిలుద్దాం

**ప్రజాపక్షం/గజ్వేల్:**గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధి బిఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యపడనుండగా, పట్టణాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మతో కలిసి ఆయన మాట్లాడారు. గజ్వేల్ అభివృద్ధికి పెద్దపీట వేసిన కెసిఆర్ గత ప్రభుత్వ హయాంలో జిల్లా ఆసుపత్రి, రోడ్ల విస్తరణ, రైల్వే లైన్ నిర్మాణం, రింగ్ రోడ్డు, వెజ్ నాన్ వెజ్ మార్కెట్, మహతి ఆడిటోరియం, ఎడ్యుకేషన్ హబ్, సమీకృత భవన సముదాయం, తాగునీటి వసతులు వంటి అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపినట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా మల్లన్న సాగర్ నిర్వాసితులకు 90 శాతం హామీలు అమలు చేయగా, వివిధ కారణాలతో అరకొర హామీలు నిలిచిపోయినట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ గజ్వేల్ అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయగా, ప్రస్తుతం ఎలాంటి ప్రోటోకాల్ లేని వ్యక్తులు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నట్లు విమర్శించారు. గజ్వేల్ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం తగదని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్లెం గ్రామంలో ఉచిత భారీ స్పెషాలిటీ వైద్య శిబిరం

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**మండలంలోని కళ్లెం గ్రామంలోని గల ప్రాథమిక పాఠశాలలో, ఆర్‌బిఎం హాస్పటల్ ఆధ్వర్యంలో, ఉచిత మెగా స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించబడునని, సర్పంచ్ బండ శోభ చంద్రమౌళి, తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, సర్పంచుల సహాయ సహకారాలతో, యొక్క చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, లింగాలఘణపురం సర్పంచ్, ఎడ్ల లావణ్య రాజు, నాగారం గొరిగే ఉప్పలమ్మ, సిరిపురం సర్పంచ్, చీటకోరు సంపత్, మందోనిగూడెం సర్పంచ్, సోమర బోయిన మాధవి మల్లేష్, ఏన బావి సర్పంచ్, పుట్ట సుజాత సిద్దులు, వీరి ఆధ్వర్యంలో నిర్వహించబడును వారు అన్నారు. ఈ వైద్య శిబిర కార్యక్రమం, ఉదయం 10:00 నుండి, మధ్యాహ్నం 1 గంట వరకు, వైద్య సేవలు నిర్వహిస్తారని వారు తెలిపారు. మండలం లోని ప్రజలు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని వారు కోరారు.

# పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ సంతోష్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత నట్టల నివారణ శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దొంతమల్ల సంతోష్ మాట్లాడుతూ పశవులకు నట్టల నివారణ మాత్రలు తప్పకుండా వేయించాలని అలాగే డాక్టర్ల సలహాలు, సూచనలు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సమ్మయ్య, వార్డు మెంబర్లు మహేందర్, వెంకటస్వామి, కారోబార్ అశోక్, శేఖర్, పుల్లయ్య, బాబురావు, సోమయ్య, జానీ, డాక్టర్లు, గ్రామస్థులు, సురేష్, సుగుణ, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ క్రీడలను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఈనెల 5, 6వ తేదీలలో మండల కేంద్రంలో నిర్వహించే నియోజకవర్గస్థాయి సిఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలని ఎంపీడీవో వర్కల వేదవతి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేదవతి ఆధ్వర్యంలో పీఈటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5, 6వ తేదీలలోనిర్వహించే సీఎం కప్ క్రీడలలో నియోజకవర్గంలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల నుంచి ఆసక్తి గల క్రీడాకారులు క్రీడలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంఈవో పోతుగంటి నర్సయ్య, పీడీలు సోంమల్లు, అశోక్, యాదగిరి, పీఈటీలు శ్రీనివాస్, మంజుల, శ్రీనివాస్, మనోహర్, సుష్మ, శరత్, రేష్మ, నాగపూజిత, సుధ, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు యుడిఐడి సదరం క్యాంపునకు హాజరుకావాలి

**ప్రజాపక్షం/జనగామటౌన్:** జిల్లాలో వివిధ ర కాల వికలాంగులు కొత్తవారు, రెన్యువల్ వా రు మీ సేవలో యూడీఐడీ వెబ్‌సైట్‌లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రసీదులో ఉన్న ఫోన్ నెంబర్‌కు వచ్చిన తేదీలలో జిల్లా ప్రభుత్వ ఆ సుపత్రిలో ఏర్పాటుచేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని డీఆర్డీఏ పీడీ వసంత కో రారు. డాక్టర్ రిపోర్ట్‌లతో ఆధార్ కార్డ్ ఫోటో మీ సేవ రసీదులో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన శిబిరానికి హాజరుకావాలన్నారు. ఇతర వివరాలకు సెల్ నెం. 80082 02287ను సంప్రదించాలన్నారు.

# తిరుమలనాథ స్వామి హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/నిజాంపేట్:**శ్రీ తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలు గత కొన్ని రోజుల క్రితం ఘనంగా నిర్వహించారు. నిజాంపేట మండలం చల్మెడ శివారులో గల తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వాహకులు ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నెలరోజులు, బ్రహ్మోత్సవాలతో కలిపి మొత్తం హుండీ ఆదాయం 84,709 వచ్చినట్లు తెలిపారు. ఈ ఆదాయాన్ని బ్యాంకులో నమోదు చేయనున్నట్లు అభివృద్ధి పనులకు చైర్మన్ అక్కపల్లి రామిరెడ్డి, ఈవో రవికుమార్ తెలిపారు. డిప్యూటీ తహసిల్దార్ రమ్యశ్రీ, సీనియర్ అసిస్టెంట్ రమేష్, డైరెక్టర్ బాజా రమేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.